# పరిశ్రమల స్థాపన కోసం స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఆల..

**మూసాపేట, జులై 12 ప్రభాతవార్త :** మూసాపేట మండల కేంద్రంలోని బుధవారం రాష్ట్ర పరిశ్రమల టెక్స్‌టైల్ డైరెక్టర్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఆల నియోజకవర్గంలో వేల మంది యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పెట్టుబడుల పరిశ్రమలు ఏర్పాటుకు పర్యటించిన ఇండస్ట్రీస్ బృందం. దాదాపు 250 ఎకరాలలో పెద్ద పరిశ్రమ ఏర్పాటుకు దేవరకద్ర నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పనలో భాగంగా నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని మంత్రి కెటిఆర్‌ను ఇటీవలే వేముల పర్యటన సందర్భంగా కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని కోరడంతో సానుకూలగా స్పందించిన మంత్రి కెటిఆర్ వెంటనే కొంతమంది ఇండస్ట్రీస్ ప్రతినిధులు, కిటెక్స్ బృందాన్ని ఆదేశించడంతో వారి బృందం దేవరకద్ర నియోజకవర్గంలో పర్యటించింది. దాదాపు 250 ఎకరాలలో పెద్ద పరిశ్రమ ఏర్పాటు అనువైన ప్రాంతాన్ని పరిశీలించారు. పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ రోజు ఇండస్ట్రీస్ వారి బృందం దేవరకద్ర నియోజకవర్గంలోని మూసాపేట మండల కేంద్రంలో పరిశ్రమలకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. దీనిపై సాధ్యాసాధ్యాలను ప్రభుత్వానికి నివేదికను అందించి పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి, కెటిఆర్‌లకు ప్రాంత యువకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే ఆల తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ టెక్స్‌టైల్స్ మెహర్ పరెక్, కిటెక్స్, ఎంపిటిసి ఇంద్రయ్యసాగర్, మండల కో ఆప్షన్ ఎంబి జమీర్, మండల రైతు సంఘం అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, సర్పంచ్‌లు చంద్రశేఖర్, లక్ష్మణ్, గుపని కొండయ్య, పల్లి శివరాములు, మచ్చెందర్, రవిందర్‌గౌడ్ పాల్గొన్నారు.


పరిశ్రమల ఏర్పాటుకు
స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## మాదక ద్రవ్యాల ఉత్పత్తి వాడకంపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది:జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జులై 12 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి ఎన్కార్డ్ కమిటి సమావేశం జిల్లా కలెక్టరేట్ విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స మావేశం నిర్వహించారు. ఎస్పీ వెం కటేశ్వర్లుతో కలిసి జిల్లాకలెక్టర్ జిల్లా లో మాదక ద్రవ్యాల కమిటి సమావే శంలో కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నిరోధంపై డ్రగ్స్ చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీ లు సమర్థవంతమైన నివారణ చర్య లు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సరిహ ద్దుల వెంట చెక్‌పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. నార్కోటిక్స్ డ్రగ్స్ నివారించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది ఖచ్చితమైన నిఘాను నిర్వహించడం అన్ని సమయాలలో ప్రామాణిక కార్యాచరణ విధానాలను అనుసరించడం చాలా అవస రమని అన్నారు. గుర్మిట్కాల్, జలాలపూర్ చెక్‌పోస్టుల మారుమూల ప్రాంతాలను గట్టిగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. నారాయణపేట పోలీస్ సూపరింటెండెంట్ తాత్కాలిక చెక్‌పోస్టు ఏర్పాటు చేసి గుర్మిట్కల్ చెక్‌పోస్టు కొరకు ప్రతిపాదన పంపాలని కోరారు. నారాయణపేట జిల్లాను కమిటి సభ్యులందరు సంబంధిత శాఖల సమన్వయంతో నార్కో టిక్స్ డ్రగ్స్ లేకుండా చూడాలని నొక్కి చెప్పారు. ఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని విద్యాసంస్థలు గ్రామస్థాయి కమిటీలతో పోలీసుల సహాయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్, సిగరెట్, గుట్కా వాటిపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు షీటీమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ కృష్ణా మండలం కల్లూరి గ్రామంలో గత మూడు సంవత్సరాల క్రితం నాలుగు కేసులు నమోదయ్యాయని జిల్లాలో ఎక్కడ గంజాయి నిలు వ సాగు లేదని తెలిపారు. జిల్లాలో నిరంతరం దాడులు నిర్వహిస్తున్నట్లు పోలీసులతో సమన్వయం చేసుకుని పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్డీఓ రాంచందర్, డీఎస్పీ సత్యనారాయణ, ఆర్టీఓ వీరస్వామి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాక ర్, డిఎంహెచ్ఓ డా. రామమనోహర్‌రావు, జగదీశ్, రియాజ్ హుసేన్, రవి, నారాయణ రావు, నర్సింహారెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## రేవంత్ వ్యాఖ్యలను వక్రీకరించారు..

- బిఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం
- డిసిసి జిల్లా అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి

**చిన్నచింతకుంట, జులై 12 ప్రభాతవార్త :** ఉచిత కరెంటు విషయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల ను వక్రీకరిస్తే బిఆర్ఎస్ పా ర్టీచేసిన దుష్ప్రచారాన్ని తి ప్పికొట్టేందుకు కాంగ్రెస్ పా ర్టీ శ్రేణులు సిద్ధం కావాలని డిసిసి జిల్లా అధ్యక్షు లు జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం రేవంత్‌రెడ్డి వ్యా ఖ్యలను బిఆర్ఎస్ వక్రీకరిం చడంతో పాటు ఉచిత కరెం టు పేరిట రైతులను మో సం చేస్తున్న కెసిఆర్ ప్రభు త్వవైఖరిని నిరసిస్తూ కాంగ్రె స్ పార్టీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమానికి జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితకరెంటు విషయంలో టిపిసి సిఅధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసినవ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్‌పార్టీ చేసిన దుష్ప్రచారా న్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అమెరికాలో ఎన్నారైలు అడిగిన పలు ప్రశ్నలకు రేవంత్‌రెడ్డి సమాధానం ఇస్తూ తెలంగాణలో 90శాతం రైతులు సన్న, చిన్నకారు రైతులే ఉన్నారని తెలిపారన్నారు. 24గంటల పేరుతో రైతులను మభ్యపెట్టే కంటే కోతలు లేకుండా రైతులకు 8గంటల నాణ్యమైనవిద్యుత్ అందిస్తే బాగుంటుందని మాత్రమే అభిప్రాయం వ్యక్తం చేశారే తప్ప ఎక్కడ ఉచిత విద్యుత్ ఇవ్వము, ఉచితవిద్యుత్ రద్దుచేస్తామని ఎక్కడ రేవంత్‌రెడ్డి చెప్పలేదని జిఎంఆర్ స్పష్టంచేశారు. రుణమాఫీ అంటూ రైతాంగాన్ని నమ్మించి మోసం చేసి రైతులను దోచుకుంటున్న బిఆర్ఎస్‌కు ఇచ్చినమాట మీద నిలబడి ఒక్క సం తకంతో రుణమాఫీ చేసి, ఉచిత కరెంటు అందించిన కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హ క్కు లేదన్నారు. ఉచిత విద్యుత్‌కాంగ్రెస్ పథకమే, ఉచితవిద్యుత్‌కు పేటెంట్ హక్కు కాంగ్రెస్ కే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ హామీకి కట్టుబడి ఉందన్నారు. రైతులను తప్పుదోవ పట్టించడానికే చీప్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ఎన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణలో రైతులు బిఆర్ఎస్ పార్టీని నమ్మరని జిఎంఆర్ స్పష్టం చేశారు. ము ఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటే శ్వర్‌రెడ్డికి రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టే షన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు అంతకు ముందు జి. మధుసూదన్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలి కారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మహమూద్, నెల్లికొండి గ్రామ సర్పంచ్ వెంకటే ష్, యూత్ మండల అధ్యక్షులు ఎస్. వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉంద్యాల వెంకటే ష్, మాజీ కో ఆప్షన్ జాకీర్, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఆత్మలిం గం, శ్రీనివాస్ ముదిరాజ్, ఏ. మధుసూదన్‌రెడ్డి, గుండన్న, జయరాజ్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిసిసి జిల్లా అధ్యక్షులు జి. మధుసూదన్‌రెడ్డి

# ముక్కు నేలకు రాసి రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి..!

- కాంగ్రెస్ పాలనలో కరెంటు లేక రైతు ఆగం..
- రైతులకు కరెంట్ వద్దన్న రేవంత్‌రెడ్డి తీరుపై నిరసనగా మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తా, ఎర్రవల్లి చౌరస్తాలో ఆందోళనలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 12 ప్రభాతవార్త :** వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అవసరం లేదని మూడు గంటలు ఇస్తే చాలని పేర్కొం టూ తన అసలు వైఖరిని బయటపెట్టి అమెరికాలో టి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులపై విషం కక్కాడని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తీవ్రంగా విమ ర్శించారు. నాడు గురువు చంద్రబాబు, నేడు శిష్యుడు రేవంత్‌రెడ్డి తమ రైతు వ్యతిరేక బుద్ధిని బయటపెట్టు కున్నారని మంత్రి దుయ్యబట్టారు. తక్షణమే రేవంత రెడ్డి ముక్కు నేలకు రాసి తెలంగాణ రైతాంగానికి క్షమా పణలు చెప్పకుంటే వదిలే ప్రసక్తే లేదని ఆయన హె చ్చరించారు. వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రైతులను అవమానించిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యవహారశైలికి నిరసనగా జిల్లా కేంద్రంలోని తెలంగాణచౌరస్తాలో బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన భారీ ధర్నాకు హాజరై రైతులు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సంద ర్భంగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ విధానాలపై మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. పగటిపూట మూడు గంటలు రాత్రిపూట మూడు గంటలు మాత్రమే కరెంటు ఇచ్చి అన్నదాత ఆగమయ్యేలా చేశారని విమర్శించారు. మళ్లీ 3 గంటల కరెంటుతో రైతును ఆగం చేయాలని రేవం త్ కుట్ర చేస్తున్నాడని అన్నారు. నిన్న ధరణి, నేడు కరెంటు భవిష్యత్తులో రైతుబంధు, రైతుబీమా సహ సంక్షేమ పథకాలు ఏవి వద్దంటడని మంత్రి శ్రీనివాస్‌గౌ డ్ అన్నారు. పెయిడ్ ప్రమోషన్ ద్వారా రేవంత్‌రెడ్డి పబ్లిసిటి పొందుతున్నాడని కానీ ప్రజల్లో మాత్రం ఆ యన పట్ల ఆయన ప్రజా వ్యతిరేక విధానాల పట్ల తీవ్ర మైన ఆగ్రహం ఉందన్నారు. ఏపీ, కర్ణాటకలో మోటార్ల కు మీటర్లు పెట్టినా సీఎం కెసిఆర్ మాత్రం ఒప్పుకోలేద ని తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు రైతులకు ఉచి త విద్యుత్ ఆపే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా పేర్కొన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. దే శంలో 96లక్షల ఎకరాల్లో ధాన్యం పండితే ఒక్క తెలం గాణలోనే 54 లక్షల ఎకరాల్లో ధాననయం పండించిన చిన్న రాష్ట్రమైనా దేశంలో సగానికంటే ఎక్కువ ధాన్యా న్ని ఉత్పత్తి చేసి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని మంత్రి తెలిపారు.


మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు

**ముక్కు నేలకు రాసి రేవంత్ క్షమాపణ చెప్పాలి...**

వ్యవసాయానికి ఉచితంగా సరఫరా అవుతున్న 24 గంటల కరెంటు వద్దన్నందుకు రేవంత్‌రెడ్డి చెంపలు వేసుకుని ముక్కు నేలకు రాసి రైతులందరికి క్షమాపణ చెప్పాలని లేదంటే వదిలిపెట్టే ప్రసక్తేలేదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెం ట్ కెటిఆర్ పిలుపు మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదే శాల మేరకు రేవంత్‌రెడ్డి వైఖరిపై తమ కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి జోగు లాంబగద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తా వద్ద జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యా టకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, జిల్లారై తుబంధు సమన్వయ కమిటి ఛైర్మన్ గోపాల్ యాదవ్, డిసిసిబి ఇంఛార్జి ఛైర్మన్ వెంకటయ్య, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం అధ్యక్షులు శాం తన్న యాదవ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ రెహమాన్, వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, పాల్గొన్నారు.


జోగులాంబ అమ్మవారి దేవాలయంలో పూజలు చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం మంత్రి**

**అలంపూర్ జూలై12, ప్రభాతవార్త:** అష్టాదశ శక్తి పీఠాల లో ఐదవ శక్తిపీఠం తెలంగాణలో ఏకైక శక్తిపీఠం అలం పూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆల యాన్ని దేశంలోనే ఆదర్శ దేవాలయంగా తీర్చిదిద్దుతా మని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా. వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఆలయ ఛైర్మన్ కృష్ణ య్య, ప్రధాన అర్చకులు పూర్ణకుంభం, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ బాల బ్రహ్మేశ్వరస్వామి జోగులాంబ ఆలయాలలో పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం ప్రసాద్ స్కీం కింద రూ. 37 కోట్లతో నిర్మిస్తున్న నిర్మాణం పనులను మంత్రి పరిశీలించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి అలంపూర్ దేవాలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న నిర్మాణాలు త్వరగా పూర్తయితే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. వివాహాలు జరుపుకోవడానికి కళ్యాణ మండపం అన్ని ఏర్పాట్లతో నిర్మించాలన్నారు. ఈసందర్భగా టూరిజం శాఖ ఎస్ఈని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దేవాలయ ఆర్చి మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసి ఆలయ వివరాలు పొందుపరచాలన్నారు. ఒకసారి దర్శిస్తే మళ్లీ మళ్లీ సందర్శించాలనే ఆత్రుత పెరగాలన్నారు. పనులకు సంబంధించి ప్రతివారం నివేదిక పంపాలని సంబంధిత కలెక్టర్, పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ దూప, దీప నైవేద్య పథకం ద్వారా ప్రతి దేవాలయం పూజలు అందుకునేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, డా. అబ్రహం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఆలయ ఛైర్మన్ కృష్ణయ్య, మున్సిపల్ ఛైర్మన్ మనోరమ, ఆర్‌డిఓ రాములు, టూరిజం శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సరిత పాల్గొన్నారు.

## మునగాల గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తా..!

### రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ఇటిక్యాల, జులై 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ మునగాల గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిం చి అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గ్రామ నాయకులకు, ప్రజలకు హామీ ఇ చ్చారు. బుధవారం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అలంపూర్ జోగులాంబ అమ్మవారి దర్శనం, ప్రసాద్ స్కీం కింద ఆలయ పరిసరాల్లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. అంతేకాక అలంపూర్ చౌరస్తాలోని ఏజిఆర్ ఫంక్ష న్ హాల్‌లో గౌడ్‌ల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా మం త్రి పాల్గొన్నారు. ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షు డు రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అలంపూర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసే కార్యక్ర మంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో ఇటిక్యాల మండలంలోని మునగాల గ్రామం తన సొంతూరు కావ డంతో వారి బంధువులు, స్నేహితులు, గ్రామ నాయకులు విన్న పం మేరకు మునగాల గ్రామాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సందర్శిం చారు. ఇదే సమయంలో వర్షం కురవడంతో గొడుగులు పెట్టుకుని వర్షంలో తడుస్తూ వారి చిన్నాన్న వెంకట్రామన్‌గౌడ్ ఇంటికి వెళ్లి కాసేపు వారి యోగక్షేమాలు తెలుసుకుని ముచ్చటించారు. అనంత రం సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి, నారాయణరెడ్డిల ఇంటికి ఎమ్మె ల్సీ చల్లా వెంకట్రామిరెడ్డితో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రా మస్తులతో మాట్లాడుతూ గ్రామం ఇంకా అభివృద్ధి చెందా లని పూర్తిగా గ్రామ రూపురేఖలు మారాలని ఇందుకోసం మునగాల గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా నిధు లు మంజూరు చేయించేందుకు కృషిచేస్తానని సిసి రోడ్లు, డ్రైనేజీనిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు చేయాల్సిన అవసరం ఉంటుందని అందుకుగాను ఎమ్మెల్సీ చల్లా వెం కట్రామరెడ్డి, ఎమ్మెల్యే అబ్రహం ద్వారా ప్రతిపాదనలు నా దగ్గరకు తీసుకురావాలని సర్పంచ్ జయలక్ష్మి నారా యణరెడ్డికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మరో నెల రోజుల తర్వాత గ్రామాన్ని సందర్శిస్తానని గ్రామ స్తులకు మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే అబ్రహాం, వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, లక్ష్మినారాయణరెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, రామన్‌గౌడ్, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.


వర్షంలో తడుస్తూ గొడుగు సహాయంతో పర్యటిస్తున్న మంత్రి


సర్పంచ్ జయలక్ష్మి ఇంటికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడుతున్న మంత్రి, ఎమ్మెల్సీ

## ఓటర్ జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలన...

-నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, జులై 12 ప్రభాతవార్త:** ఓటర్ జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను క్షేత్ర స్థాయి లో పర్యటించి మరోసారి పరి శీలన చేసి ధృవీకరించాలని జి ల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కు మార్ అన్నారు. బుధవారం సాయం త్రం కొల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో కొల్లాపూర్ నియోజకవర్గం తహసీల్దార్లతో ఓటర్ జాబితాలో పీఎస్ఈ ఎంట్రీ ధృవీకరణ ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, నూతన ఓటర్ల నమోదు ట్రాన్స్ జెండర్ ఓటర్ల నమోదు తదితర అంశాలపై కలెక్టర్ ఉదయ్‌కుమార్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో సిమిలర్ ఎంట్రీ మొదటిదఫా క్రింద క్షేత్ర స్థాయిలో తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించాలని సూచించారు. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన, మృతిచెందిన వారిపేర్లు, డిప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగించిన, తొలగించిన ఓట్లకు సంబంధించి సంపూర్ణ సమాచారం, తమ వద్ద అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకుఅవసర మైన దస్తావేజులు ఉన్నాయో లేవో ధృవీకరించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదే శించారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఒక మొబైల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అందులో డెమో ఈవీఎంలను ఏర్పాటు చేసి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఓటర్లకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించేలా ప్రచార కార్య క్రమాలను నిర్వహించాలని ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. అందుకు మున్సిపల్ వాహనాలను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూలై 24 నుంచి ఆగస్టు 31వరకు సవరణలు పరిశీలన, ముసాయిదా జాబితా ప్రచురణ, సెప్టెం బర్ 2 నుంచి 31వరకు అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం, అక్టోబర్‌లో తుది ఓటర్ జాబితాను ఎన్నికల సమయంలో విడుదల చేయనున్నట్లు కలెక్టర్ తెలిపా రు. నియోజకవర్గంలో 18 సంవత్సరాలు పైబడిన ఓటర్లపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా పక్కగా ఉండేలా అధికారులు చర్యలు చేప ట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో కొల్లాపూ ర్ ఆర్డీఓ హన్మనాయక్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, పెంట్లవెల్లి, చిన్నం బావి, పానగల్, వీపనగండ్ల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# భారతదేశంలోనే రికార్డుగా నిలిచిన తెలంగాణ పోడు పట్టాల పంపిణీ..!



- గిరిజన బిడ్డలను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ ఈ సాహసోపేత నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా ... 2845, జీపీల్లో 1.50 లక్షల మందికి 4.35 ఎకరాల పోడు పట్టాల పంపిణీ
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ మరోసారి సర్వే చేయించి పోడు పట్టాలిస్తాం
- వనపర్తిలో గిరిజనులకు పోడు పట్టాలను పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూలై12, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన, సాహసోపేత నిర్ణయం వల్ల తెలంగాణ రాష్ట్రంలో 2845 గ్రామ పంచాయతీ తండాల్లో 1.50 లక్షల మందికి 4.35లక్షల ఎ కరాలు పోడు పట్టాలుగా పంపి ణీ చేయడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరె డ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఇది భారతదేశంలోనే ఒక రికార్డుగా అభివర్ణించారు. బుధవారం ఉద యం వనపర్తిజిల్లా ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో వనపర్తిజిల్లాకు సంబం ధించిన గిరిజన లబ్ధిదారులకు పోడు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ...గిరిజనులు ఆ టవీప్రాంతంలో ఉంటూ దశాబ్దాల కాలంగా పోడుభూమిని సాగు చేసుకుంటు భూమినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, అలాంటి గిరిజనులు తమ భూ మి దక్కుతుందో లేదో అనే బెంగ నిత్యం పెట్టుకుని జీవించే వారు. అలాంటి గిరిజన రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి సాహసోపేత నిర్ణయం వల్ల అటవీ హ క్కుల పత్రాన్ని అర్హులైన వారందరికీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఈ నిర్ణయాన్ని ఎవరు ప్రశ్నించకుండా అటవీ శాతాన్ని హరిత హారం ద్వారా మొక్కలు నాటి ఏడు శాతం అటవిని పెంచడం జరిగిందన్నా రు. ఇక ముందు గిరిజనులు ఎవరు కొత్తగా చెట్లు నరక కుండా హామీ పత్రం తీసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడైనా సరైన సర్వే చేయకుండా లేదా సరైన పత్రాలు సకాలంలో చూపించడంలో జాప్యం జరిగి అర్హత ఉండి పట్టాలు రాని వారికి మరో మారు సర్వే చేయించి అర్హులైన వా రందరికీ పోడు పట్టాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పుడు పట్టాలు రాని వారు ఎలాంటి బెంగ పెట్టుకోకుండా నిశ్చింతంగా ఉండాలని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు వస్తాయని తెలియజేశారు. పోడు పట్టాలు పొందిన రైతులు ఎకరాకు 15 మొక్కలు చొ ప్పున పెంచాలని తద్వారా అడవిని సంరక్షించాలని తెలిపారు. చెట్లు పెంచిత నే జీవకోటికి మనుగడ అని అవి మనుషులకు ప్రాణవాయువు అందిస్తుంద న్నారు. తండాల్లో నాగరికత పెరిగి ప్రతి ఒక్కరు బాగా చదువుకుని అభివృద్ధి చెందారని దానికి కారణం వారిలో ఉన్న కష్టపడే తత్వమని అభినందించారు. జడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.... ప్రజాప్రతినిధులకు పోడు భూ మి ఒక ప్రధాన సమస్యగా ఉండేదని పోడు సాగు చేసుకునే రైతులకు అటవీ శాఖ ద్వారా ఆంక్షలు ఉండేదన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశా బ్దాల గిరిజన రైతుల కల నెరవేర్చిందని, గిరిజన పోడు రైతులకు అటవీ హక్కుల పత్రం జారీ చేయడం జరిగిందన్నారు. ఇకమీద పోడు పట్టాల రైతు లకు సైతం రైతుబంధు, రైతుభీమా లభిస్తుందని అందువల్ల వడ్డీ వ్యాపారం చేసే దళారుల చేతుల్లో మోసపోవద్దని రైతులకు సూచించారు. ఇంకా ఎవరై నా అర్హులు పోడుపట్టాలు రాకుండా మిగిలిపోయి ఉంటేవారికి సైతం పోడు పట్టాలు అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ మాట్లాడుతూ...వనపర్తిజిల్లాలో ఏళ్ల తరబడి పోడుభూములు సాగుచేసుకుంటున్న గిరిజన రైతులకు క్షేత్రస్థాయిలో గ్రామ స్థాయి, మండలస్థాయిలో కమిటీలు పరిశీలనచేసి చివరగా జిల్లాస్థాయి కమిటీ ద్వారా 415మంది రైతులకు 481ఎకరాల భూమికి ఆర్‌వోఎఫ్ఆర్ అటవీ హ క్కులపత్రం పొందేందుకు అర్హులుగా నిర్ధారించడం జరిగిందన్నారు. వీరందరి కీ బుధవారం మంత్రి చేతుల మీదుగా పోడు పట్టాలు చేయడం జరుగుతుం దన్నారు. పోడుపట్టాలు జారీచేయడంలో సహకరించిన మంత్రి అటవీశాఖ సి బ్బందికి, గిరిజన అభివృద్ధిశాఖ సిబ్బంది, కమిటీసభ్యులకు కలెక్టర్ ధన్యవాదా లు తెలిపారు. జిల్లాలో సాగునీరు, తాగునీరు పుష్కలంగా ఉన్నందున వలస పోయిన వారు తిరిగి తమ స్వస్థలాలకు చేరుకుని వ్యవసాయం, ఇతర వ్యాపా రాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఇకముందు కూడా జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని కోరారు. పోడు ప ట్టాలు పొందిన లబ్ధిదారులకు రైతుబంధు, రైతుభీమా పొందేందుకు అర్హులు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో పోడు పట్టాలు పొందిన గిరిజన మహిళా రాజపేట మండలం పెద్దతండా మహిళా రైతు కాట్రావత్ ధర్మాని మాట్లా డుతూ...ఎన్నోసంవత్సరాల మా కల నేడు సాకారం చేసినందుకు ముఖ్య మంత్రికి, మంత్రి నిరంజన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఎఫ్‌వో నవీన్ రెడ్డి, డీటీడీవో శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యా దవ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ గౌడ్, ఘణపూర్ ఎంపీపీ కృష్ణా నాయ క్, జడ్పీటీసీ సామ్య నాయక్, ఎంపీటీసీ ధర్మ నాయక్, సర్పంచ్ పిన్యా నాయక్, జాత్రు నాయక్, అధికారులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి


పోడు భూములకు పట్టాలు అందుకున్న గిరిజన మహిళలు

## అవుట్‌పోస్టు స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**నారాయణపేట ప్రతినిధి,జులై 12 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లా, కర్ణాటక రాష్ట్రం మధ్యలో నారాయణపేట యాదగిరి రోడ్‌లోని ఎర్రమన్ను గుట్టు దగ్గర పర్మినెంట్ ఔట్‌పోస్టు గురించి స్థలాన్ని పరిశీలించారు. అక్కడ విధుల్లో ఉండే పోలీసులకు కావాల్సిన బారికేడ్స్, రెస్ట్ రూం, టాయిలెట్స్ తదితర అవసరాల ఏర్పాట్ల గురించి జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, డీఎస్పీ కె. సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునిత, మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించారు.




ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాకు కర్ణాటక రాష్ట్రం దగ్గర ఉన్నందుకు ఎక్కువగా దొంగతనాలు, దోపిడీలు, రోడ్డు ప్రమాదాలు, అక్రమ రవాణాలు, హత్యలు మొదలగు వాటి నివారణ కోసం, రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పర్మినెంట్ చెక్‌పోస్టు (ఔట్‌పోస్టు) ఏర్పాటు కొరకు యాద్గిర్ రోడ్డులోని ఎర్రమన్నుగుట్ట దగ్గర స్థలాన్ని పరిశీలించి త్వరలో నూతన చెక్‌పోస్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం తగదు

**-టీపీసీసీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మెన్ రాజమూరి శ్రీనివాసులు**



**దేవరకద్ర,జులై 12 ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం తగదని టీపీసీసీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మెన్ రాజమూరి శ్రీనివాసులు అన్నారు.దేవరకద్రలో ఆయన బుధవారం మాట్లాడారు.రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత విధ్యుత్ అందించే విషయంలో మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 24గంటల ఉచిత విధ్యుత్‌ను అందిచారన్నారు.ఆ ఘనత కాంగ్రేస్‌కే దక్కిందన్నారు.రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడాన్ని టీపీసీసీ ఓబిసి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.బీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన వచ్చేది రైతు సంక్షేమ కాంగ్రేస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు.

## పండుగ సాయన్న విగ్రహం ప్రతిష్టించాలి..

**మక్తల్,జులై 12 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం, తెలంగాణ రాబిన్‌హుడ్ పండగ సాయన్న విగ్రహం ప్రతిష్టించాలని నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నేతలు మామిళ్ల పృథ్వీరాజ్,నవీన్‌కుమార్,కార్తీక్‌లు డిమాండ్ చేశారు. మక్తల్ మిని ట్యాంక్‌బండ్ వద్ద అన్ని కులాలకు సంబంధించిన నేతల విగ్రహాలు ప్రతిష్టించేందుకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఉన్నముదిరాజ్‌లకు సంబంధించిన పండుగ



సాయన్న విగ్రహం ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ నెలాఖరులో పండుగ సాయన్న జయంతి ఉన్న నేపథ్యంలో విగ్రహ ప్రతిష్టాపనపై త్వరగా చర్యలు చేపట్టాలని కోరారు. పండుగ సాయన్న జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. దండు గ్రామ మలుపు వద్ద ఆలయంలో పండుగ సాయన్న ప్రత్యేక పూజలు చేసేవారని చరిత్ర చెబుతోందని, అందుకు సూచనగా జాతీయ రహదారిపై దండు మలుపు సమీపంలో విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరారు.

## మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలి

**- సీపీఎం జిల్లా నాయకులు వెంకటేష్**



**అమరచింత,జులై12,ప్రభాతవార్త:** మైనార్టీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా నాయకులు వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో జీఎస్ భవనంలో అవాజ్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు మైనార్టీ సంక్షేమానికి సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి భారీగా నిధులు కేటాయించారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మైనార్టీలను పూర్తిగా విస్మరించారని తక్షణమే సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి 2వేల కోట్లు ఏకటాయించి, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కోసం ఆర్ధిక సహాయం చేయాలని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయని బీజేపీ పాలనకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉండి ఉద్యమాలు చేయాలని ఆయన మైనార్టీలను కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫయాజ్, శానవాజ్, జహంగీర్, అక్బర్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోవాలి..

**-వ్యవసాయాధికారిణి మంజుల**

**వెల్దండ,జులై 12 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలో 18290 మంది రైతులు ఉండగా 14610 మంది రైతులు ఇప్పటి వరకు ధరఖాస్తు చేసుకున్నారని, ఇంకా 3680 మంది రైతులు రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోలేదని, కావునా అర్హులైన రైతులందరు రైతు భీమాకు ధరఖాస్తు చేసుకోవాలని మండల ఏఓ మంజుల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18-06-2023 కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు రైతు భీమాకు ధరఖాస్తు చేసుకొని రైతులు రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోవాలని, రైతుభీమా ధరఖాస్తు ఫారం, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, జిరాక్స్‌లను సంబంధిత విస్తరణాధికారులకు అందించాలని, వయస్సు 18 నుంచి 59 సం॥ల మధ్య వయస్సు కలిగిన వారు అర్హులని, ధరఖాస్తు చేసుకున్న వారు జిరాక్స్‌లు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. చివరి తేదీ 5-08-2023 వరకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## రైతన్నల సంక్షేమం కోసం కృషి చేసిన కేసీఆర్

**వెల్దండ, జులై 12 ప్రభాతవార్త:** రైతన్నల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతుభీమాతో పాటు స కాలంలో ఎరువులను అందిస్తూ వారి సం క్షేమం కోసం అన్ని విధాల కృషి చేస్తున్నారని బీఆర్ఎస్‌పార్టీ మండల అధ్య క్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యె న్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో



తహసీ ల్దార్ రవికుమార్‌కు ప్రభుత్వం 24 గంట ల ఉచిత విద్యుత్‌ను అందించాలని వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ 3 గంటల విద్యుత్ సరిపోతుందని వ్యాఖ్యనించడంతో నిరసన తెలియజేస్తూ రైతుల పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ క్యాసరపు వెంకటయ్య, సర్పంచ్‌లు శ్రీనునాయక్, పత్యనాయక్, శేఖర్ ముదిరాజ్, బాల్ లక్ష్మయ్య, రవిగౌడ్, జంగిలి యాదగిరి, ప్రసాద్, దేవేందర్, ఆనంద్, సమీర్ అహ్మెద్ షేక్, వెంకటేష్, శ్రీను తదితరులు ఉన్నారు.

## 38వసారి రక్తదానం చేసిన టంకరి శివప్రసాద్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 12, ప్రభాతవార్త :** సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు టంకరి శివప్రసాద్ 38వసారి రక్తదానం చేసి తన సామాజిక సేవను చాటి చెబుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. హన్వాడ గ్రామానికి చెందిన గీత అనే గర్భిణి డెలివరీ కోసం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో చేరింది. ఆమెను పరీక్షించిన వైద్యులు ఓ పాజిటివ్ రక్త అవసరం పడుతుందని చెప్పడంతో విషయం తెలుసుకున్న టంకరి శివప్రసాద్ వెంటనే దవాఖానకు చేరుకొని రక్తదానం చేశారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలం రామచంద్రాపూర్‌కు చెందిన శివప్రసాద్ వెంటనే స్పందించి రక్తం అందించడంతో కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భం గా శివప్రసాద్ మాట్లాడుతూ ఎవరికి రక్తం అవసరమున్న సంప్రదించాలని కోరారు.



# తప్పుడు ప్రచారాలతో శునకానందం పొందుతున్న బీఆర్ఎస్ నాయకులు..

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ - దేవరకద్రలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

**దేవరకద్ర,జులై 12 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసుకొని శునకానందం పొందుతున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత విధ్యుత్ అందించే విషయంలో మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నిరసిస్తూ దేవరకద్రలో బుధవారం కాంగ్రే స్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక విధ్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్,కొండ ప్రశాంత్‌రెడ్డిలు ప్రసంగించారు. రైతులకు 24 గంటల విధ్యుత్ ఇస్తున్నామని చెప్పుకొనే కేసీఆర్ అతిపెద్ద విధ్యుత్ స్కాం చేస్తున్నారని ఆరోపించారు.రైతులకు ఉచిత విధ్యుత్ విషయంలో జరిగే అవినీతి ఎక్కడ బట్టబయలు అవుతుందో అనే ఉద్దేశ్యంతో కేటీఆర్ మరియు ఇతర నాయకులు కాంగ్రేస్ పార్టీ,రేవంత్‌రెడ్డిల మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.ఉచిత విధ్యుత్ పేరుతో ఇప్పటికే దాదాపు 60వేల కోట్ల అవినీతి జరిగిందని వారు ఆరోపించారు.రైతులకు ఏకకాలంలో లక్ష రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రేస్ పార్టీదేనన్నారు. ఉచిత విధ్యుత్ ఇచ్చిన మొదటి ప్రభుత్వం కూడ కాంగ్రేస్ పార్టీనే అన్నారు.కాంగ్రేస్ పార్టీ ఎదుగుదల చూసి బీఆర్ఎస్‌కు వణుకు ప్రారంభమైందన్నారు.అందుకే వారు ఏం మాట్లాడుతున్నారో..ఏం చేస్తున్నారో వాళ్ళకే అర్థం కాకుండా పోయిందన్నారు.ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారన్నారు.సరియైన సమయంలో



దేవరకద్రలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రేస్ నాయకులు

బీఆర్ఎస్‌కు ప్రజలు వాత పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. బీఆర్ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన వచ్చేది రైతు సంక్షేమ కాంగ్రేస్ ప్రభుత్వమేనని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు కుర్వరాందాసు,మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్,రాజమూరి శ్రీనివాసులులతో పాటు ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కౌకుంట్ల మండలంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

రేవంత్‌రెడ్డి రైతులకు ఉచిత విధ్యుత్ అందించే విషయంలో మాట్లాడిన మాటలను బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నిరసిస్తూ కౌకుంట్ల మండల కేంద్రంలో బుధవారం కాంగ్రేస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా స్థానిక విధ్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.నిరసన ర్యాలి నిర్వహించారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రేస్ నాయకులు ప్రసంగించారు. దేశంలో,రాష్ట్రంలో విధ్యుత్ ఉత్పత్తి చేసే కార్మాగారాలను ఏర్పాటు చేసి ఉచిత విధ్యుత్‌ను అందించిన ఘనత కాంగ్రేస్‌దే నన్నారు. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 24గంటల ఉచిత విధ్యుత్‌ను దాదాపు 14వేల కోట్ల వ్యయంతో ఖర్చు చేస్తే ప్రస్తుతం రాష్ర ంలో కేవలం 10 జిల్లాలకే 22 వేల కోట్ల వ్యయాన్ని ఖర్చు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాని రేవంతరెడ్డి నిలదీస్తే దానిని ఆ పార్టీ నాయకులు వక్రీకరించి ఆయన పై తప్పుడు ప్రాచారం చేయడం హాస్యాసదమన్నారు.ఇది మంచి పద్ధతి కాదన్నారు.దీనిని కాంగ్రేస్ తీవ్రంగా ఖండిస్తుంద న్నారు.టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శిలు అరవింద్‌కుమార్‌రెడ్డి, కొండ ప్రశాంత్‌రెడ్డి, నాయకులు కిషన్‌రావు,కేబీఆర్‌గౌడ్,రాఘవేం దర్‌రెడ్డిలతో పాటు చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



కౌకుంట్లలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రేస్ నాయకులు

## విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం

**మాగనూరు,జులై 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, ఎ డిఎస్‌యు ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం అయింది. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ ఫీజుల దందా కొనసాగుతున్నా ఇప్పటికి ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రులు, ఉపసంఘం తిరుపతిరావు కమిటి రిపోర్టు బహిర్గతం చేయక పోవడం చూస్తే ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఉందని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదని, కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదన్నారు. అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారిందన్నారు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించలేదన్నారు. రాష్ట్రంలో గత నాలుగేళ్ల నుండి ఫీజు రియాంబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్‌లు 5,177 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమస్యలన్ని పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కదిలించి బంద్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు నాయూమ్, సాకేత్, నరేష్, రమేష్, సూర్యప్రకాష్, జిందు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి అజయ్ పాల్గొన్నారు.



కళాశాలల బంద్ నిర్వహిస్తున్న దృశ్యం

## రేషన్‌బియ్యం ఇథనాల్ కంపెనీకి తరలింపు..

**మక్తల్, జులై 12 ప్రభాతవార్త :** చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ఎక్లాస్‌పూర్ గేట్ దగ్గర ప్రారంభమైన నిరవధిక రిలే ధర్నాలు నేటికి 12 రోజులకు చేరింది. కుల నిర్మూలన పోరాట సమితి, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కృష్ణ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాకు రైతుమండలి నాయకులు రాంచంద్రయ్య అధ్యక్షత వహించారు. ఎక్లాసూపూర్ నుండి బండారి మల్లేష్, బండారి రామలింగప్ప, బి. హనుమంతు, యు.మధు, ఖాదర్, డి.వెంకటేష్, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, అచల భారత కన్వీనర్ బండారి లక్ష్మయ్య తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. కృష్ణ మాట్లాడుతూ చిత్తనూరులో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కంపెనీ దేశంలోనే అతిపెద్దదని ఆ కంపెనీ వల్ల ప్రజలకు నష్టం జరుగుతుందని, ఈ ప్రాంత భవిష్యత్ అంతా అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ ఉత్పత్తికి మొత్తం సబ్సిడి బియ్యాన్ని తరలించడం వల్ల ఈ రోజు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి సబ్సిడి బియ్యం అందక అక్కడి ప్రజలు కష్టాలకు గురవుతున్నారని ఇక్కడ తెలంగాణలో కూడా సబ్సిబి బియ్యం అందక గత రెండు మూడు రోజులుగా పాఠశాలలో ఉన్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా పెట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి అవుతున్న బియ్యం మొత్తం ఇథనాల్ పరిశ్రమలకు తరలిస్తే ప్రజలు ఏం తిని బతకాలని రేపు ప్రజలంతా ఆకలితో అలమటించే పరిస్థితులు రాబోతున్నాయన్నారు. ఇటువంటి దారుణాలు జరగరాదంటే ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడాలని, ఇథనాల్ పరిశ్రమలను రద్దు చేసే వరకు పోరాటం ఆపరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

**అడ్డాకుల,జులై12,ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ 3 గంటల మేర మాత్రమే చాలంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా అడ్డాకుల మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. రాష్టంలో రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు ఆలోచన చేస్తుందని అడ్డాకుల బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్టంలో అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచించని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ పాలనలో రైతులకు అందుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలను అధికారంలోకి వస్తే అందకుండా చేస్తామంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ అధ్యక్షుడికి రాబోయే ఎన్నికలలో రైతులే కరెంటు షాక్ ఇసానతరని పేర్కొన్నారు. మొన్న ధరణి వద్దన్నారు. నేడు ఉచిత విద్యుత్ వద్దంటున్నారు కాబట్టి రాష్ట్ర రైతులు, ప్రజలు ఆలోచించాలని రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వెంటనే క్షమాపణ చెప్పాలని ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాజా ఘోరి, అడ్డాకుల టౌన్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు, రైతులు గ్రామస్తులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## విద్యా సంస్థల బంద్ విజయవంతం ..

**వీపనగండ్ల,జులై12,ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని అన్ని విద్యా సంస్థల్లో,రాష్టంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతు చేపట్టిన బంద్ వీపనగండ్లమండల వ్యాప్తంగా విజయవంతం అయ్యిందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ అన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పోరేట్ ప్రైవేటు ఫీజులు దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రుల ఉప సంఘం, తిరుపతిరావు కమిటీ రిపోర్టు బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఉందని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా యూనిఫామ్ ఇవ్వలేదు, కొన్ని టైటిల్స్ పాఠ్య పుస్తకాలు పంపలేదు, చదువు చెప్పే టీచర్లు లేరు. పారిశుధ్య కార్మికులు లేరు, అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదు. తాగునీరు, మధ్యాహ్న భోజనం బిల్లుల పెండింగ్ , మూత్రశాలలు, సరైన మౌలిక సదుపాయాలు లేక ప్రభుత్వ విద్యారంగం గొల్లుమంటుంది. మన ఊరు మన బస్తీ మన బడి నిధులు గుత్తేదారులు తూతూమంత్రంగా మాత్రమే పనులు జరిగాయి కానీ ఎక్కడా సరిగ్గా పాఠశాలలకు ఉపయోగపడింది లేదు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం హామీ అందని ద్రాక్షగా మారింది. ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇంకా అందివ్వలేదు. లెక్చరర్స్ లేరు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్టంలో గత నాలుగేళ్ల నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్స్ , స్కాలర్ షిప్స్ 5,177 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కనీసం విడుదల చేయడం లేదు. గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన కేజీబీవీల భవనాలు లేక అరకొర సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. వాటికి నిధులు లేవు. విద్యార్థులకు సరిపడా అన్ని సబ్జెక్టులకు లెక్చరర్స్, టీచర్స్ లేరు. డిప్యూటేషన్‌పై పంపిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆంగ్ల టీచర్‌ను వెంటనే వెనక్కి తీసుకురావాలని వారు ఎంఈవో లక్ష్మణ్ నాయక్‌ను డిమాండ్ చేశారు. లేనిచో విద్యార్థులతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐనాయకులు నవీన్,తేజ విద్యార్థులు పాల్గొన్నారు.




జూనియర్ కళాశాలలో బంద్‌చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**అమరచింత,జులై12,ప్రభాతవార్త:** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర విద్యార్థి జేఏసీ పిలు పు మేరకు బుధవారం అమరచిం త, ఆత్మకూరు మండలంలో కాలేజీలు, పాఠశాలలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాఘవ మాట్లాడారు. ప్రభు త్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు మరుగు దొడ్లు మూత్రశాలలు లేక విద్యా ర్థులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలు ప్రారంభమైన ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పాఠశాల భవనాలు పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే పూర్తి చేసి చదు వులు కొనసాగించాలని , ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## కోయిల్‌సాగర్‌లో పెరుగుతున్న నీటిమట్టం

**దేవరకద్ర,జులై 12 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్ హౌజ్ నుండి 1 మోటర్ ద్వారా బుధవారం కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలించారు.దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది.బుధవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 11.5 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 21 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

## టోల్ ప్లాజా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**అడ్డాకల్,జులై12,ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం శాఖాపూర్ టోల్ ప్లాజా ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా వెస్ట్రన్ ఆంధ్ర టోల్ ప్లాజా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా ఎన్‌హెచ్ ఏఐ డీజీఎం సరస్వతి టీం లీడర్ పాషా ఇండిపెండెంట్ ఇంజనీర్ సుధీర్ సాహూ అడ్డాకల్ మండల ఎస్ఐ మాధవరెడ్డి ప్రాజెక్టు హెడ్ డీప, మడియ ఆపరేషన్ మేనేజర్ సంతోష్ కుమార్, మెయింటెనెన్స్ మేనేజర్ బాల మురుగన్, అకౌంట్స్ మేనేజర్ దిలీప్ కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ రాకేష్ గౌడ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ సుభాష్ , సిబ్బంది పాల్గొన్నారు.



## ఖిల్లాలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

**ఖిల్లాఘణపురం,జులై12,ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో బుధవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని విద్యార్థి నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ శివ మాట్లాడుతూ... 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో పురుడు పోసుకుని దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏబీవీపీ విరాజిల్లుతుందని, దేశంలో 7వేల స్థలాలు, 864 యూనివర్సిటీలో ఏబీవీపీ పని చేస్తుందని, ఏబీవీపీ జ్ఞానం, శీలం, ఏకత అనే మూడు పదాలను వేదాలుగా మలచుకుని జాతీయ పునర్నిర్మాణం కోసం జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా చేసుకుని ఈ దేశంలో విద్యార్థి పరిషత్ పని చేస్తుందన్నారు. విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యలపై అనుక్షణం స్పందిస్తు దేశ భవిష్యత్తు కోసం అనుక్షణం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జోనల్ ఇంచార్జీ కేదర్‌నాథ్, నగర కార్యదర్శి ఆనంద్, చెన్నయ్య, రాము, రమేష్, శివ, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దండ సీఐగా బాధ్యతలు చేపట్టిన సోమ నర్సయ్య

**వెల్దండ, జులై 12 ప్రభాతవార్త:** వెల్దండ సీఐగా జెట్టి సోమ నర్సయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు సీఐగా విధులు నిర్వర్తించిన రామకృష్ణ నూతనంగా సీఐ బాధ్యతలు చేపట్టిన సోమ నర్సయ్య పుష్ప గుచ్ఛం అందించి బాధ్యతలను అప్పగించారు.రామకృష్ణ డీఐజీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఎస్ఐలు శ్రీనివాస్,రవి,కురుమూర్తిలతోపాటు సిబ్బందిపుష్పగుచ్ఛం అందించి తెలిపారు.



## మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం..



**వెల్దండ,జులై 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జయరాంనాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనుచిత నిర్ణయాలతో విద్య సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టివేశారని, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాటాలను వక్రీకరించారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో పంతులనాయక్, దేశ్యనాయక్, వెంకట్రామ్,చందర్‌నాయక్, నర్సింహ్మానాయక్, కృష్ణయ్య, రాజు, రాహుల్, మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

**వెల్దండ, జులై 12 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన దుబ్బ ప్రశాంత్ ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆసు పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కుప్పగండ్ల మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ దుబ్బ ప్రశాంత్‌ను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.



# రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

## కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అమరచింత, జూలై12, ప్రభాతవార్త:** రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగ రాజు గౌడ్, డీసీసీ జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్ అన్నారు. ఉచిత విద్యుత్ విషయంలో పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ ఎస్ ప్రభుత్వం వక్రీకరిస్తు దుష్ప్రచారం చేస్తుందని, కాంగ్రెస్ ఆధ్వర్యంలో అమరచింత విద్యుత్ సబ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమెరికా తానా సభలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణలో 90 శాతం రైతులు సన్న, చిన్న కారు రైతులే ఉన్నారని రైతులను మభ్య పెట్ట కుండా నాణ్యమైన విద్యుత్ 9 గంటలు ఇవ్వాలని మాత్రమే రేవంత్‌రెడ్డి అన్నారని, పీసీసీ అధ్యక్షుడురేవంత్‌రెడ్డిమాటలను వక్రీకరించడం దుర్మార్గమని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణమే విద్యుత్ అధికా రులపై సీబీపీ విచారణజరిపిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



విద్యుత్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

**మూసాపేట, జులై 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వేముల స్టేజీ 44వ జాతీయ రహదారి దగ్గర బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు పేరుతో రైతులను రైతులకు 8 గంటల కరెంటు పేరుతో మోసం చేస్తున్న సీఎం కెసిఆర్‌కు నిరసనగా పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశామని తెలిపారు. రాష్ట్రంలో రైతు లకు 8 గంటలు కూడా నాణ్యమైన కరెంటు వస్తలేదని టిఆర్ఎస్ నాయకు లకు చిత్తశుద్ధి ఉంటే సబ్ స్టేషన్ల దగ్గరికి రైతుల దగ్గరికి పోదామని వాళ్లే తెలియజేస్తారని తెలిపారు. గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించారని తెలిపారు. రేవం త్‌రెడ్డి ఏం మాట్లాడారంటే రైతులకు ఒక ఎకరా నీరు పారాలంటే మూడు గంటల కరెంటు అవసరమని తెలిపారే తప్ప మూడు గంటలకు ఇస్తామని తెలుపలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంటు అనేది పచ్చి అబద్ధమని రైతులను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ కొత్త నాటకానికి తెరలేపిందని అన్నారు. కార్యక్రమంలో నిజలాపూర్ ఎంపిటిసి సిజి గోవర్ధన్, సంకలమద్ది సింగిల్‌విండో డైరెక్టర్ఆంజనేయులు, విజయ్‌కుమార్, కృష్ణయ్య, కావలి నారాయణ, శ్రీనివాసులు, బేళ్లరాజు, బల్లే వంశి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఉట్కూర్, జులై 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తెలంగాణ పిసిసి అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు వాకిటి శ్రీహరి పిలుపు మేరకు సబ్ స్టేషన్ దగ్గర కెసిఆర్ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో పాల్గొ న్న మండల అధ్యక్షులు విఘ్నేశ్వర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు లింగం మైనార్టీ నాయకులు జలాల్ వివిధ గ్రామాల నుండి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అదేవిధంగా వల్లంపల్లి నారాయణ, పెద్దజట్రం రమేష్, ఎర్రగడ్డ పల్లి సాజిత్, అనిల్, శ్రీను, సంతు విజయ్, హనుంతు, సలీం, మహమూద్, అస్మత్‌లు దిష్టిబొమ్మదహనంలో పాల్గొన్నారు.



సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం



**వనపర్తి టౌన్, జూలై12, ప్రభాత వార్త:** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి , ఏఐసీసీ కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాలతో వన పర్తి మండలం శ్రీనివాసపురం సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..9 ఏళ్లలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి బలి పెట్టిన ఘనుడు కేసీఆర్ అని, కేసీఆర్ అధికారంలోకి రాకముందే కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతుల కు ఉచిత విద్యుత్ అందించారని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, కేసీఆర్ 9 సంవత్సరాల పరిపాలన లో చేసిన మోసాన్ని ప్రజలందరూ గుర్తించారని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతారని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని, నియోజకవర్గాలలో మాజీ మంత్రి చిన్నారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోట్లరవి, మాజీకౌన్సిలర్ కృష్ణబాబు, పాండు రావు, నారాయణ, భాస్కర్, మండల నాయకులు రాములు, వెంకటస్వామి, సర్పంచ్ రవీందర్, హరావత్ రాముడు, సేనావత్ బాలనాయక్, రామ్‌జినాయక్, మత్స్యకార జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగోరోజు ప్రజాహిత పాదయాత్ర



అనిరుధ్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

**నవాబ్‌పేట, జులై 12 ప్రభాతవార్త:** పేదలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. ప్రజాహిత పాదయాత్ర 4 వ రోజు కొనసా గుతున్న సంధ్భంగా మండల కేంద్రానికి విచ్చేసిన జనుంపల్లి అనిరుధ్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండలంలోని దయపంతులపల్లి నుండి నవాబ్‌పేట గ్రామానికి విచ్చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## ఏడవరోజు కొనసాగిన పారిశుద్ధ్య కార్మికుల సమ్మె



ఇటిక్యాల మండల కేంద్రంలో నిరవధిక సమ్మెలో పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు

**ఇటిక్యాల, జులై 12 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పారి శుద్ధ్య కార్మికులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని హెచ్చరిస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. మండల పారిశుద్ధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఆధ్వ ర్యంలో బుధవారం 7వ రోజు కార్మికులు నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా కార్మికులు బొడ్డెమ్మ వేసి బతుకమ్మ పాటలను పాడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి కార్మికులు మాటా డుతూ తమను పర్మినెంట్ చేయాలని ప్రత్యేక జిఓ ప్రకారం జీతాలు చెల్లిం చాలని సమాన పనికి సమాన వేతనం, విధి నిర్వహణలో మరణిస్తే 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని సహజ మరణం చెందితే 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని ఇతర పలు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు తమపోరాటం కొసాగుతుందనివారు ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. సమ్మెలో మండల గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులు మహిళా పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఉచిత ఈఎన్‌టీ వైద్య శిబిరం విజయవంతం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 12 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని డాక్టర్ ఎం.పుల్లారెడ్డి మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రి, డాక్టర్ పుల్లారెడ్డి, జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఉచిత చెవి, ముక్కు, గొంతు వైద్య శిబిరం విజయవంతమైనట్లు జిల్లా కెమిస్ట్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట సాయిబాబా బుధవారం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 120 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, 20 మంది రోగులకు శస్త్ర చికిత్స కొరకు రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుబిక్కుమండ్ల సురేష్, పట్టణ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మాచిపెద్ది శ్రీనివాసులు, కోశాధికారి ఆకారపు శ్రీనాథ్, సభ్యులు ఆకారపు రమణ, సహదేవ్, బొడ్డు అనంతయ్య, వేణు, వినోద్, ప్రణీత్ కుమార్, పోల రవికుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బాలింతలకు, పిల్లలకు అహారంపై అవగాహన



ఆహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఉట్కూర్, జులై 12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సబ్ సెంటర్ పరిధి లో అంగన్‌వాడి సెంటర్‌లో రెండు సంవత్సరాలలోపు పిల్లల పెరుగుదల లోపము, దాన్ని ఎలా అధిగమించాలి అనే దానిపై తల్లులకు, గర్భవతుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ గర్భవతులు బలమైన ఆహారం తినడం వల్ల పుట్ట బోయే బిడ్డలు బలంగా ఉండడం జరుగుతుందని వారు సరిగా ఆహారం తినకపోతే పుట్టబోయే బిడ్డలు బలహీనంగా పుడతారని దానివల్ల అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. దీనికొరకు అంగన్‌వాడి కేంద్రం ద్వారా బాలామృతం పిల్లలకు అందించడం జరుగుతుందని అది తినిపించ డం వల్ల పెరుగుదల జరుగుతుందని ప్రతినెల అంగన్‌వాడి సెంటర్‌లో బరువు తప్పనిసరిగా చూడాలని పిల్లల ఆరోగ్యం, గర్భిణీల ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవాలనిప్రతి ప్రసవం ప్రభుత్వఆసుపత్రిలోనే జరుపు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్, పర్యవేక్షకులు నరసింహులు, ఆరోగ్య కార్యకర్త కవిత, అంగన్‌వాడి కార్యకర్త జ్యోతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలు ఐరన్ ఫోలిక్ మాత్రలు ఏ విధంగా తీసుకోవాలి ఎప్పుడు తీసుకోవాలి అనే విష యంపైఆరోగ్య విస్తరణ అధికారి గర్భవతులకు, బాలింతలకు వివరించారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ విడుదల

**వనపర్తి టౌన్, జూలై12, ప్రభాతవార్త:** జిల్లా సమీకృత కార్యాలయాల భవ నంలో టీఎన్జీవో ఆధ్వర్యంలో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను బుధవారం ఎస్‌సిపిఎస్‌టియు జిల్లా నాయకులతో కలిసి విడు దల చేశారు. ఈ సందర్భంగా టీఎన్జీవో అధ్యక్షులు అశోక్ కుమార్, కార్య దర్శి రాజు లు మాట్లాడుతూ...ఈనెల 16న వనపర్తి రాజీవ్ చౌక్‌లో బస్సు యాత్ర చేరుకుంటున్న సందర్భంగా సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి వనపర్తి జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయు లు కుటుంబ సభ్యులతో సహ హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. టీఎస్‌సిపిఎస్‌సియు జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి మాట్లాడుతూ 33 జిల్లాల గుండా సంకలినపంచినఈ రథయాత్ర కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో ఈనెల 16న నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయా లని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ మినిస్ట్రీయల్ సంఘం జిల్లా అధ్యక్షుడు భాను, ప్రధాన కార్యదర్శి రషీద్, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ఎంప్లాయిస్‌అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి తిలక్, టీఎస్‌సీపీఎస్‌ఈయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జిల్లా కోశాధికారిసాయి చందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మోహన్‌బాబు, వెంక టేష్, లక్ష్మణ్, లింగస్వామి, కలెక్టర్‌లోని అన్నిశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ విడుదల దృశ్యం

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం

**రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి చంద్రశేఖర్**

**మూసాపేట, జులై 12 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంలోని ఆదర్శ రెస్టారెంట్ దగ్గర గత ఏడు రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికు లు సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు మద్దతుగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఏడు రోజులుగా సమ్మె చేసిన గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తరపున సంఘీభావం తెలపడానికి వచ్చామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యా లయంలో ఎవరైనా కార్మికులు పని చేస్తే వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు డా. బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రచించారని తెలిపారు. చాలీచాలని జీతాలతో గ్రామ పంచాయతీ కార్మికులు పని చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే 51 జిఓను రద్దు చేసి గ్రామ పంచా యతీలలో ఎంత మంది కార్మికులు పని చేస్తున్నారు అంతమందిని పర్మి నెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించకుంటే కొన్ని రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరగుతాయని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వచ్చిన వెంటనే గ్రామ పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నిజాలాపూర్ ఎంపిటిసి, సిజి గోవర్ధన్, సంకలమద్ది సింగిల్ విండోడైరెక్టర్ ఆంజనేయులు, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, కృష్ణయ్య, కావలి నారాయణ, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెట్టి చంద్రశేఖర్

## అనారోగ్యంతో శేరుపల్లి సర్పంచ్ భర్త మృతి

**- సంతాపం తెలిపిన మంత్రి నిరంజన్‌రెడ్డి**

**శ్రీరంగాపురం, జూలై12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శేరుపల్లి గ్రామ సర్పంచ్ సునీత భర్త రాజశేఖర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి మృతుని స్వగృహానికి వెళ్లి బుధవారం రాజశేఖర్ మరణవార్త విని జీర్ణించుకోలేక పోయానని, ఆయన మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలి పారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోయడం జరిగింది. మంగళ వారం రాత్రి 10:30 గంటలకు రాజశేఖర్ మృతి చెందడం జరిగింది. బుధవారం ఉదయం 5 గంటలకు రాజశేఖర్ భార్య సునీత మగ శిశువుకు జన్మనిచ్చారు. రాజశేఖర్ కుమారుడు జన్మించిన ముందు రోజుతను మర ణించడంతో గ్రామంలో విషా ఛాయలు అలుముకున్నాయి. 20 సం.ల వారి దాంపత్య జీవితంలోమొదటి సంతానాన్ని చూడకుండానే తండ్రి మృతి చెందడంతో ఇలాంటి పరిస్థితిమరొకరికిరాకూడదని, గ్రామస్తులంతా కన్నీటి పర్యంతమయ్యారు. బుధవారం ఆయన స్వగ్రామంలో వ్యవసాయ పొలంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ అంత్యక్రియల్లో ఉమ్మడి మండల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ స్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజశేఖర్‌కు చివరి సారిగా కన్నీటి వీడ్కోలు పలికారు.



నివాళులర్పిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి     మృతి చెందిన రాజశేఖర్ (ఫైల్)

## ఘనంగా ప్రపంచ పేపర్ బ్యాగ్ డే

**వనపర్తి టౌన్, జూలై12, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రేమ్ టైలర్ ఆధ్వర్యంలో ప్రపంచ పేపర్ బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్ టైలర్ మన్యం ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పిస్తు సుమారు 500 పేపర్ బ్యాగులు ఉచితంగా ప్రజలకు అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..భూమిపై వివిధ జీవులు నివసిస్తున్నప్పటికీ మానవులు నేడు ప్రపంచాన్ని పరిపాలిస్తున్నారు. మాన వుడి అనేక ఆవిష్కరణలలో ప్లాస్టిక్ భూమికి అత్యంత ప్రమాదక రంగా మిగిలిపోయిందన్నారు. భారతదేశంలోనే ఓ అంచనా ప్రకారం ప్రతి రోజు దాదాపు 26వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయన్నారు. పేపర్, వస్త్ర బ్యాగుల ఉత్పత్తిని, వినియోగాన్ని ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



పేపర్ బ్యాగులను పంపిణీ చేస్తున్న ప్రేమ్ టైలర్ మన్యం

## నూతన ఎస్సైగా శివానందగౌడ్ బాధ్యతలు స్వీకరణ



**ధరూర్, జులై 12 ప్రభాతవార్త :** మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా శివా నందగౌడ్ బుధవారం బాధ్యతలు స్వీక రించారు. మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శేఖర్‌రెడ్డి గద్వాల ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై శివానందగౌడ్ మాట్లాడుతూ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని మండ లంలో ఎక్కడైనా అసాం ఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు.

## అల్లాజీ కుటుంబానికి అండగా నిలుస్తాం



ఉడత అల్లాజీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న తల్లోజు ఆచారి

**వెల్దండ, జూలై 12 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన మృతుడు ఉడత అల్లాజీ కుటుంబానికి అన్ని విధా లుగా అండగా ఉంటామని బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి అన్నారు. బుధవారం అల్లాజీ కుటుంబ సభ్యులను తల్లోజు ఆచారి పరా మర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. పిల్లల భవిష్య త్తుకు అన్ని విధాల సహకరిస్తానని తెలిపారు. ఆయన వెంట నియోజక వర్గ కన్వీనర్ వై.శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దువ్వాసి రామస్వామి, పెద్ద య్య, మల్లయ్య, మల్లేష్, శివ, గోరటి కుమార్, రామస్వామి, మహేష్ తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే నేరవేర్చాలి



పంచాయతీ కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న కొమ్ము శ్రీనివాస్‌యాదవ్

**వెల్దండ, జూలై 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని బీఎస్పీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పంచాయతీ కార్మికులు చేప ట్టిన సమ్మెకు బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు బీఎస్పీ నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామాలను శుభ్రం చేస్తున్న వంటి కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా వెట్టి చాకిరీ చేయిస్తుందని, బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి ఉత్తం ప్రదేశ్‌లో సఫాయి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో బీఎస్పీ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు వారికి రావాల్సిన అన్ని సదుపాయాలను సమకూరుస్తామన్నారు. పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిఎట్టి ఆంజనేయులు, అసెంబ్లీ అధ్యక్షులుచందు, నాయకులు భాస్కర్, కార్మికులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బొడ్రాయి మండల పూజలు



**ఉప్పునుంతల, జులై 12 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ చెన్నకేశవ ఆలయ కమిటి, గ్రామ బొడ్రాయి సమన్వయ కమిటి ఆధ్వ ర్యంలో బుధవారం కేదారేశ్వర ఆలయం ప్రాంగణలో ఘనంగా మండల పూజలు నిర్వహించారు. గత మే 29 ఉండి జూన్ 2 వరకు గ్రామంలో ఘనంగా బొడ్రాయి, విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామస్తుల సహ కారంతో అన్ని వర్గాల కృషితో అంగరంగ వైభవంగా జరిగింది. 40 రోజు లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పూజలు అన్ని వర్గాల సహకా రంతో ఆలయంలో వేద పండితులచే హోమం, ప్రతిష్టించిన విగ్రహాల వద్దపూజలు నిర్వహించారు. ఆలయాలలో విగ్రహాలనుఅలంకరించి భక్తు లు, వేద పండితులచే పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి అరుణానర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ కట్ట సరితానంతరెడ్డి, అచ్చంపేట పాలశీతలీకరణ చైర్మన్ కట్ట గోపాల్‌రెడ్డి, కట్ట చంద్రారెడ్డి, కొత్త పెద్దజంగిరెడ్డి, కట్టచిన్న జనార్ధన్‌రెడ్డి, కొత్త చిన్నజంగిరెడ్డి, సూరంవెంకట్‌రెడ్డి, కదిరె కృష్ణయ్య, పొట్టల నర్సింహులు, గంధం వెంకట్‌రాములు, మదనాగులశ్రీనివాసులు, అంతటి మల్లయ్యగౌడ్, మహిళలు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు వెంటనే రైతుబీమా చేసుకోవాలి

**ఉప్పునుంతల, జులై 12 ప్రభాతవార్త:** వెల్టూరు క్లస్టర్ పరిధిలోని వెల్టూరు, విఘ్నేష్‌పూర్, తిప్పాపూర్, కొరటికల్లు గ్రామాల్లో రైతుభీమా చేసుకుని రైతులు వెంటనే రైతుభీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెక్టార్ విస్తీర్ణాధికారి మంతటి భరత్‌కుమార్ సూచించారు. బుధవారం వెల్టూరు గ్రామ పంచాయతీ ఆవరణలో రైతుభీమా చేసుకొని వారి జాబి తాను విడుదల చేశారు. జూన్ 18వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని పట్టా పాస్‌పుస్తకం కలిగి 18 నుండి 59 సంవత్సరాలలోపు కలిగిన రైతు భీమాకు అర్హులని అవగాహన కల్పించారు. రైతుభీమా పథకానికి దర ఖాస్తు చేసుకునే రైతులుపట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధాం కార్డు, రైతుభీమా దరఖాస్తు నింపుకుని, జిరాక్స్ కాపీలను ఆగస్టు 5 వం కు అందజేయాలని సూచించారు. గతంలో చేసుకున్న రైతులు ప్రస్తుతం చేసుకోవాల్సిన అవసరం లేదనిఅన్నారు. రైతుల జాబితాను గ్రామ పంచా యతీవద్ద ఉంచడం జరిగిందని ఆయన సూచించారు. ఆయనతో పాటు రైతులు జంగయ్య, లింగయ్య, మల్లయ్య, శ్రీను, రాములమ్మ, సైదమ్మ, బాలరాజు, వెంకటయ్య, జహంగీర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 12, ప్రభాతవార్త:** హన్వాడ మండలం గొండ్యాల ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడడంతో మహబూబ్‌నగర్ దవాఖానలో చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ దవాఖానకు చేరుకొని ఆయన పార్థివదేహానికి నివాళ లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపారు. అదేవిధంగా మహబూబ్ నగర్ రూరల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త వడ్డె లక్ష్మయ్య బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. సమాచారం అందిన వెంటనే మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హుటాహుటిన అల్లీపూర్ గ్రామానికి చేరుకొని లక్ష్మయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు.

## లీకేజీలకు మరమ్మతులు

● మంచినీటి కుళాయిల ముందు సీసీ నిర్మాణం చేసిన అధికారులు
● అపరిశుభ్ర ప్రదేశాలను శుభ్రపరిచి పైప్‌లైన్ ఏర్పాటు

వార్త స్పందన



**వనపర్తి వైద్య విభాగం, జూలై 12, ప్రభాత వార్త:** జిల్లా కేంద్రం లోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నెలకొన్న సమస్యలపై సోమవారం ఆగని నల్లా నీళ్ల కథనానికి అధికారులు స్పందించారు. మంచి నీళ్ల కుళాయిల దగ్గర నిల్వ ఉంటున్న మురుగునీటిని తొలగించి మురుగునీరు నిలువకుండా సీసీ నిర్మాణాన్ని సమాంతరంగా ఏర్పాటు చేశారు. అదే విధంగా ఆహార వదార్థాలతో అపరి శుభ్రంగా ఉన్న ప్రదేశాలను శుభ్రపరిచి పైపులైన్‌ల ద్వారా డ్రైనే జీకి లైన్ కలిపారు. అక్కడక్కడ ధ్వంసమైన డ్రైనేజీ మ్యాన్ హోల్ మూతలను ఏర్పాటు చేశా రు. ఆసుపత్రిలో టాయిలెట్లలో వృధాగా పోతున్న వాటర్ లీకేజీలను కూడా త్వరగా మరమ్మతులు చేసిఆసుపత్రి పరిశుభ్రతను పాటించాలని ప్రజలు కోరుతున్నారు.




వార్త కథనం ప్రచురణ అయిన తరువాత

## ఉచిత కరెంట్ ఎత్తేయడానికి ఇదో నాటకం..

- రైతులకు సబ్సిడీలు ఎత్తేసిన బీఆర్ఎస్: బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై12, ప్రభాతవార్త:** ఉచిత కరెంట్ భవిష్యత్తులో ఇవ్వలేమని, 24గంటల కరెంట్ ఎత్తేసే పథకంలో భాగంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ నేతల నోటి నుంచి ఆ మాటలు అనిపిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం రైతుబంధు ఇస్తూ బీఆర్ఎస్ సబ్సిడీలు ఎత్తేసిందని ప్రజలు గమనించాలన్నారు. ఎరువులపై కేంద్రంలోని బీజేపీ సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. రేవంత్ రెడ్డి అమెరికాలో వెళ్లి రైతులకు ఉచిత 24గంటల కరెంట్‌పైవ్యాఖ్యానించడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వ్యూహాత్మకంగా పథకంలో భాగంగానే రైతులకు మోసం చేస్తుందని ఆరోపించారు. 24గంటల ఎక్కడా కూడా ఇవ్వడం లేదని, సరైన కరెంట్ అందక పంటలు ఎండిపోయిన దాఖలాలు ఎన్నోన ఉన్నాయన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్‌కు బీ టీం అని స్పష్టమైందన్నారు. బీఆర్ఎస్ రైతు ప్రభుత్వమే అయితేఎందుకు రుణమాఫీ చేయలేదో చెప్పాలన్నారు. బీజేపీ ప్రభుత్వం రైతుకు ఎకరానికి ఏడాదికి సుమారు రూ. 25వేల విలువ చేసే ఎరువులపై సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసిన ఢిల్లీ అధికార ప్రతినిధి

**ఇటిక్యాల, జూలై 12 ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి రావడంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డిని బుధవారం వనపర్తిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఢిల్లీ అధికార ప్రతినిధి మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలేపల్లి సెజ్‌లో జీపుజాత

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్‌లో పని చేస్తున్న కార్మికులకు గత 15ఏండ్లుగా కనీస వేతనాలు సవరించలేదని సీఐటీయూ జిల్లా ప్రధాన సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పేర్కొన్నారు. జడ్చర్ల మండలం పరిధిలోని పోలేపల్లి సెజ్‌లో జీపుజాత నిర్వహించారు. ప్రతి ఐదు ఏండ్లకు పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా జీతాలు సవరించాలని డిమాండ్ చేశారు. కానీ కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ వేతనాలు సవరించకుండా కార్మికులకు అన్యాయం చేశాయని ఆరోపించారు. కార్మికులుచనిపోతే రూ. 20లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. రోజుకు 14గంటల వరకు పని చేయించుకుంటూ డబుల్ పేమెంట్, ఓవర్ టైమింగ్ ఇవ్వడం లేదన్నారు. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, వారానికి ఐదు రోజులు మాత్రం పని దినాలు ఉండాలని డిమాండ్ చేశారు. ఎల్లుండి కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.

## మహిళా హత్య కేసులో నిందితుడి రిమాండ్

**మక్తల్, జూలై 12 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణానికి చెందిన కావలి లక్ష్మి (48) హత్య కేసులో మక్తల్ పట్టణంలోని బిసి కాలనీలో నివాసి బుడగ జంగం బుగ్గప్పను, హతురాలి విలువైన వస్తువులను అమ్మడానికి సహకరించినందుకుగాను నిందితుడి భార్య దూరం పద్మ (32)ను అరెస్టు చేసి విలువైన వస్తువులను రికవరీ చేసి రిమాండ్ నిమిత్తం ఇద్దరిని బుధవారం సాయంత్రం కోర్టుకు పంపిస్తున్నామని మక్తల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామ్‌లాల్ రాథోడ్, ఎస్సై పర్వతాలు విలేఖరుల సమావేశంలో తెలిపారు. వీరి కథనం ప్రకారం జులై నాలుగో తేదీ మక్తల్ పరిసరాల్లో ఉన్న కాటన్ మిల్లు పక్కన సంగంబండ కుడి కెనాల్ మొరం గడ్డలో గుర్తు తెలియని మహిళాశవం ఉందని తవేలి భీమేష్ అనే వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా కుళ్లిపోయే దశలో ఉన్న మహి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలించి మహిళ ఎవరనేది విచారించగా దారుణంగా హత్య గావింపబడిన మహిళ మక్తల్ పట్టణం యాదవనగర్ నివాసి కావలి లక్ష్మి అని తేలిందని ఈనెల 4వ తేదీన సాయంత్రం మృతురాలు లక్ష్మి ఒంటిపై నగలతో కంపౌండ్ వద్ద కల్లు తాగుతుండగా మాటలు కలిపి మోతాదుకు మించి కల్లు తాగించి సైకిల్ మోటార్‌పై ఆమెను తీసుకెళ్లి లక్ష్మి ఒంటిపై నగలను తీసుకెళ్తుండగా అడ్డు చెప్పడంతో తనవెంట తెచ్చుకున్న చాకుతో అతి దారుణంగా గొంతు కోసి హత్యచేశారు. అనంతరం హతురాలి విలువైన వస్తువులను అమ్మేందుకు భార్యకు ఇవ్వగా ఓ నగల షాపులో విక్రయించారని, వాటిని రికవరీ చేసి నిందితులను రిమాండ్‌కు పంపడం జరుగుతుందని అన్నారు. కేసును వారం రోజుల్లో చేదించినకానిస్టేబుల్ శివారెడ్డి, నరేష్, అశోక్, నరసింహ, హోంగార్డు లక్ష్మణ్‌లను అధికారులు అభినందించారని వారు చెప్పారు.

## ఉమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొత్తూర్ చంద్రమౌళి

**వంగూరు, జూలై 12 ప్రభాతవార్త:** వంగూరు మండలం ఉమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవ సారిగా కొత్తూర్ చంద్రమౌళి ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కొత్తూర్ చంద్రమౌళి మాట్లాడుతూ అధ్యక్ష పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయానికి దోహద పడుతానన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

**వంగూరు, జూలై 12 ప్రభాతవార్త:** కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చే మాట ఒట్టి బూటకమేనని, రైతులకు కేవలం 10 గంటలు లేదా 12 గంటలు కరెంటు ఇస్తూ ప్రైవేటు విద్యుత్ సంస్థల నుంచి అత్యధిక ధరలకు కరెంట్ కొనుగోలు చేస్తూ రైతు పేరు చెప్పి ప్రైవేటు సంస్థల నుంచి కమీషన్లు కాజేస్తూ రైతులను మోసం చేస్తున్నటువంటి కేసీఆర్ బండారాన్ని రేవంత్‌రెడ్డి బయటపెడితే జీర్ణించుకోలేక కేసీఆర్ రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకివస్తే ఉచిత విద్యుత్‌ను ఎత్తివేస్తేందుని బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వంగూరు మండల కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేశినేని పండిత్ రావు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ వంగూరు మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఒక లక్ష రుణమాఫీ చేయకుండా దళితబంధు అందరికి ఇవ్వకుండా, ఇండ్ల నిర్మాణా నికి మూడు లక్షల ఆర్థిక సహాయం, బీసీలకు రూ. లక్ష ఇస్తామని చెప్పి ఆశపెట్టి ఇంత వరకు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి 3016 పెంచకుండా, అన్ని అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీపై, రేవంత్‌రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదారి పట్టించే బీఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలి

● బీఆర్ఎస్ నాయకులు ● జిల్లా కేంద్రంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 12 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పిలుపుమేరకు రైతులకు మూడు గంటల కరెంట్ ఇస్తే చాలు అని వ్యాఖ్యానించిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాటలకు నిరసనగా కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలపై బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి రేవం త్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయ కులు మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఎత్తివేసే కుట్ర కు కాంగ్రెస్ పాల్పడుతుందని, రైతు సంక్షేమాన్ని అడ్డుకుంటే సహించేది లేదని, కాంగ్రెస్ కుట్రలను ప్రజలు దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ప్రజలుషాక్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత విద్యుత్ వద్దంటే ఊరిపొలిమేరదాకా ఊరికించి కొడుతామన్నారు. కార్యక్రమంలో టౌన్, రూరల్ మండలాల రైతులు, పార్టీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

**కల్వకుర్తిలో:** తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ రద్దు చేయాలన్న కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చి రైతులను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బావండ్ల మధు, మధు, బోజిరెడ్డి, రాజు, రుక్నోద్దిన్, స్కైలాబ్, ఈశ్వరయ్య, చెన్న కేశవులు, రవీదర్, లింగం, వట్టెపు కిశోర్, రామకృష్ణ, శేఖర్, మల్లేష్, శ్రీను, బాలరాజు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెంపొందేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి : డీఈవో గోవిందరాజులు

**వనపర్తి, జూలై12, ప్రభాతవార్త:** ప్రాథమి పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థి ధారాళంగా చదవడం, వ్రాయడంతో పాటు విషయ పరిజ్ఞానం పెంపొందేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని వనపర్తి డీఈవో గోవిందరాజులు అన్నారు. బుధవారం ఘణపూర్, పెద్దమందడి మండలాల పరిధిలోని ఘణపూర్, సోలీపూర్, ముందరితాండ, చికిరిచెట్టుతండా, బలిజపల్లి, జంగమాయపల్లి ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలను డీఈవో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.... విద్యార్థులకు రెగ్యులర్‌గా చెబు తున్న పాటలతో పాటు చదువులో వెనుకబడి ఉన్న ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించి వారి విద్యాప్రమాణాలను పెంచాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులందరూ ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తమ విధులకు సక్రమంగా హాజరు కావాలని అన్నారు. ఉపాధ్యాయులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా తమ స్వంత పిల్లల వలే చూసుకుని మంచి విద్యను అందించి వారి భవిష్యత్తును మెరుగుపరచాలని సూచించారు. ఇదే పాంశాలకు తిరిగి వస్తానని విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులను వారి విద్యాప్రమాణాలనుమెరుగుపరచాలని లేకుంటే చర్యలు తప్పవని డీఈవో ఉపాధ్యాయులను హెచ్చరించారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో ఆంగ్లంలో చదవడం, గణితంలో కూడికలు తీసివేతలు చేయించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలబలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మనఊరు మన బడి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్వహించి పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆయా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఆహార నాణ్యతను పరిశీలించారు. ఆహార నాణ్యత పక్కాగాఉండాలని, ఎటువంటి రాజీ ఉండరాదని డీఈవో స్పష్టం చేశారు. చిన్నారులకు ఇచ్చే ఆహారం నాణ్యతతో కూడుకుని ఉండాలని, ప్రభుత్వం సూచించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని డీఈవో ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజులు

## రోడ్డు విస్తరణ పనులకు అవసరమైన
# ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి, జూలై12, ప్రభాతవార్త:** పట్టణంలోని రోడ్డు విస్తరణ పనులకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయాన్నే వనపర్తి పటణంలోని ఆర్డీవో కార్యాలయం నుండి రామ థియేటర్ వరకు తిరుగుతూ రోడ్డు విస్తరణకు చేపట్టాల్సి న ముందస్తు ఏర్పాట్లను మున్సి పల్, విద్యుత్ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. విద్యుత్ స్తంభాలు పక్కకు జరపడం, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, అంతకుముందు ఆయా శాఖల ద్వారా చేపట్టాల్సి న ముందస్తు చర్యలు వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని పరిశీలించారు. కళాశాల శిథిలావస్థకు చేరుకున్నందున అక్కడి నుండి ఖాళీ చేయించి నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉర్దూ మీడియం పాఠశాలను సందర్శించి పరిశీలించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సి పల్ చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సి పల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, విద్యుత్ శాఖ నాగేందర్, ఆర్అండ్‌బి డీఈ దానయ్య, తహసీల్దార్ రాజేందర్ గౌడ్, మున్సి పల్ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

## రైతులకు మూడు గంటల విద్యుత్ చాలనడం రైతులను మోసం చేయడమే

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, జూలై 12 ప్రభాతవార్త:** రైతులకు మూడు గంటల విద్యుత్ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చాలనడం రైతులను ముమ్మాటికి మోసం చేయడమేనని ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం కాంగ్రెష్ పార్టీ, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా వంగూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరసన కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏమి ఉపయోగం చేయడంలేదని, రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని, రైతుల మీద కక్ష్య పెట్టిన కాంగ్రెస్ పార్టీని కనబడకుండా చేయాలని రైతులకు సూచించారు. రైతులకు మేలు చేయాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ప్రవేశ పెట్టందని, రైతులకు 24 గంటల ఉచిత్ విద్యుత్‌ని సీఎం కేసీఆర్ అందిస్తూ వారికి తోడుగా ఉంటున్నారని, రైతు ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆకుటుంబానికి సహకారంగా రూ. 5లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు. రైతు వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ అయితే రైతులకు వారి పక్షాన అండగా సీఎం కేసీఆర్ ఉంటున్నారని, రైతులకు వ్యతిరేకంగా మాట్లాడితే సహించమన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు హమీద్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు అంజి, నాయకులు గణేష్‌రావు, నరేందర్‌రావు, శ్రీపతిరావు, పుల్లయ్యయాదవ్, నాగేష్ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

### మన ఊరు మనబడితో పాఠశాలకు మహర్దశ: ఎమ్మెల్యే గువ్వల

**లింగాల, జులై 12 ప్రభాతవార్త :** మన ఊరు మన బడితో పాఠశాలలకు మహర్దశ లభించిందని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెలేయ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో రూ. 60 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి జిల్లాపరిషత్ ఛైర్పర్సన్ శాంతకుమారితో కలిసి భూమిపూజ చేశారు. లింగాల మండల కేంద్రానికిచెందిన మాజీ సర్పంచ్ పల్లె నిరంజన్ పదిరోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకుని నేడు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల సమీపంలోనిలింగాల, అప్పాయిపల్లి ప్రధాన రహదారిలో రూ. 82 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రహదారి బాక్సి కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గౌడ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మంత్రి

**ఉండవెల్లి, జులై 12 ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలోని ఎజిఆర్ పంక్షన్ హాల్‌లో జరిగిన జోగులాంబ గద్వాల జిల్లా గౌడ ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యేలు డా.వి.ఎం అబ్రహం, కృష్ణమోహన్‌రెడ్డి, ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, వివిధ శాఖల ఛైర్మన్లు పాల్గొన్నారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పేదవాడి సంక్షేమంపై సీఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి పేదవారికి అండగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆకలిచావులు, ఆత్మహత్యలు లేకుండా పేద కుటుంబాలకు ఆసరా పింఛన్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ఇలాంటి పథకాలను అమలు చేస్తూ వారికి కొండంత అండగా నిలుస్తారని అన్నారు. 60 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ కారణంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 200 రూపాయల పెన్షన్ అందిస్తే సీఎం కెసిఆర్ ప్రభుత్వంలో వృద్ధులకు, వికలాంగులకు ఎంతో గౌరవంగా సమాజంలో జీవించేలా వారికి రెండు వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, గౌడసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



### రైతు బీమాకు ధరఖాస్తు చేసుకోవాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలో కొత్తగా అర్హులైన రైతులు రైతు భీమాకు ధరఖాస్తులను చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. జూలై 10న ఈ ప్రక్రియ ప్రారంభం కాగా ఆగస్టు 5 లోపు బీమా పథకంలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కొత్తగా పాసు పుస్తకం వచ్చిన రైతులు కూడా ఈ స్కీం కోసం ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ పథకంలో నమోదైన రైతు ఏ కారణంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ. 5లక్షల భీమాను అందిస్తుందన్నారు. 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు లోపు వారు, జూన్ 18వరకు పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన వారిని అర్హులుగా పరిగణిస్తామన్నారు. ఏఈఓల వద్ద ఆయా గ్రామాల జాబితాలుండగా పేరు నమోదు చేసే రైతు స్థానికంగా ఉండాలని, పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్ ఖాతా, రైతుతో పాటు నామిని ఆధార్‌కార్డుల నకల్ పత్రాలను, నామిని నమోదు పత్రాలను పూరించి ఏఈఓలకు అందించాలన్నారు.

## విద్యుత్ సంస్థలను, రైతులను మోసం చేస్తున్న సీఎం కేసీఆర్

● కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**కల్వకుర్తిరూరల్, జూలై 12 ప్రభాతవార్త:** విద్యుత్ సంస్థలను నష్టాల్లోకి నెట్టిన ప్రభుత్వ తీరుకు నిరసనగా కల్వకుర్తి మండలం మార్చాల సబ్‌స్టేషన్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశా రు. కేసీఆర్ ప్రభుత్వ విద్యుత్ సంస్థలపై తీరుకు నిరసనగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లాడుతూ కేసీఆర్ ఉచిత విద్యుత్ బకాయిలను సంస్థలకు చెల్లించ కుండా ఉండటం వలన విద్యుత్ సంస్థలు విద్యుత్ కొనుగోళ్ల కోసం అప్పులు తెచ్చి సరఫరా చేయడం మూలానా దాదాపుగా ఆ సంస్థలు 60వేల కోట్ల రూ॥ల అప్పుల ఊబిలో కూరుకుపోయి, ఆ సంస్థల ఆస్తులను తాకట్టు పెట్టుకునే పరిస్థితులు మారి తెలంగాణ ప్రజల మీద విద్యుత్ చార్జీల మోత మోపిస్తున్నారని విమర్శించారు. 24 గంటల విద్యుత్ పేరిట గంట కూడా సక్రమంగా నడవని కరెంట్ కోతలనిస్తున్న బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నిజాం, అనిల్‌గౌడ్, బాలరాజు, తిరుపతిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మాలిక్, సుదర్శన్, రమేష్, మహమూద్, ప్రేమ్, దామోదర్‌రెడ్డి, రవి, భరత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



**ఉప్పునుంతల, జులై 12 ప్రభాతవార్త:** కరెంటు కోతకు నిరసనగా బుధవారం మండలంలోని వెల్టూరు సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ కార్యకర్తలు నిరసిస్తూ కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, గ్రామ కమిటి నాయకులు రెడ్డిరెడ్డి రంగారెడ్డి సూచనలు, సలహా మేరకు శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న వెల్టూరు సబ్ స్టేషన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కరెంటు కోతను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 24 గంటల కరెంటు ఇస్తానని చెప్పి మాట తప్పారని వారు అన్నారు. రైతులకు కేవలం 10నుంచి 12 గంటల వరకు మాత్రమే కరెంటు సరఫరా ఇస్తూ ప్రైవేట్ విద్యుత్ సంస్థల నుండి అత్యధిక ధరలకు కరెంటు కొనుగోలు చేస్తూ, ప్రైవేట్ సంస్థల నుంచి కమిషన్లు కాజేస్తూ మోసం చేస్తున్న కెసిఆర్ బండారాన్ని రేవంత్‌రెడ్డి బయటపెడితే జీర్ణించుకోలేని కెసిఆర్ రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్‌ను ఎత్తివేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారనిమండల సీనియర్ నాయకులుగుద్దటి రాజమౌళి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుండమోని శ్రీశైలంలు విమర్శించారు. ఆందోళన చేసిన వారిలో మండల సీనియర్ నాయకులు గుద్దటి రాజమౌళి, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుండమోని శ్రీశైలం, జంగయ్య, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రహ్లాద్, కార్యదర్శి యాట జనార్దన్, బూతు అధ్యక్షుడు ఎండిఅబ్బు, బాబా, యువ నాయకులు శ్రీశైలం, ఆంజనేయులు, జమిల్ పాల్గొన్నారు.

## ఎల్ఓసీ చెక్కుల అందజేత



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 12 ప్రభాత వార్త:** బిజినపల్లి మండలంలోని శాయిన్‌పల్లి గ్రామానికి చెందిన బాలచంద్రమ్మకు మోకాలి ఆపరేషన్ కోసం రూ. 1లక్ష ఎల్ఓ సీ, బి. చంద్రయ్యకు మోకాలి ఆపరే షన్‌కు రూ. 1లక్ష ఎల్ఓసీ, ప్రమాదవశాత్తు గాయపడిన మనిషాకు రూ. 1 లక్ష, తెల్కపల్లి మండలం పర్వ త్‌పూర్ గ్రామానికి చెందిన రక్త సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న కాశన్నగౌడ్‌కు రూ. 2.50లక్షల చొప్పున మంజూరైన ఎల్ఓసీ చెక్కులను ఎమ్మెలే మర్రి జనార్ధన్‌రెడ్డి బాధిత కుటుం బ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న అభాగ్యులకు అండగా నిలుస్తామనిఆయన పేర్కొన్నారు. ఆపద సమయంలో ఆదుకున్న ఎమ్మెల్యేకు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఓపెన్ జిమ్ పనుల పరిశీలన

**కల్వకుర్తి, జూలై 12 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని వివిధ ఏరియాల్లో నూతనంగా నిర్మాణం చేయనున్న ఓపెన్ చేయనున్న జిమ్ పనులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం వివిధ ఏరియాల్లో నూతనంగా నిర్మాణం చేయనున్న ఓపెన్ జిమ్ పనులను పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ. షాహేద్, డీఈ ఆర్. శ్రీనివాస్‌రావు, ఏఈ శివకృష్ణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కల్వకుర్తి, జూలై 12 ప్రభాతవార్త:** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఉప్పల అచల్ అన్నారు. తలకొండపల్లి మండల జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ సహకారంతో కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఆమనగల్లు, కామినేని ఆసుపత్రి వైద్యుల సహకారంతో 186 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎముక జంగయ్య, తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, ఎంపీటీసీ శోభ శేఖర్‌రెడ్డి, పాండుగౌడ్, కొమ్మగొని రవి, బాల్ జంగయ్య, రమేష్, నరేష్, శ్రీరాములు, సురేష్, దారమోని గణేష్, విష్ణు, కిషోర్‌రెడ్డి, దివాకర్‌గౌడ్, వంశీ, రమేష్ తదితరులు ఉన్నారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు ఉద్యోగుల మద్దతు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 12, ప్రభాతవార్త:** పాత పెన్షన్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు జిల్లా పరిషత్ ఉద్యోగులు మద్దతు తెలిపినట్లు టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మినిస్టీరియల్ స్టాఫ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ పాత పెన్షన్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అందరికీ పెన్షన్ ఉంటేనే భవిష్యత్తులో ఉద్యోగులకు భరోసా ఉంటుందన్నారు. సనాతన బాలస్వామి మాట్లాడుతూ వివిధ రంగాల్లో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు వస్తున్న పెన్షన్‌పై వివరించారు. జూలై30న మహబూబ్‌నగర్‌లో జరిగే సమావేశం గురించి వివరించారు. ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ మాట్లాడుతూ పెన్షన్ భిక్ష కాదుఉద్యోగుల హక్కు అన్నారు. ఉద్యోగులంతా ఏకమై ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, శ్రీహరి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, హరిశ్చంద్రారెడ్డి, జిల్లా పరిషత్ క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శేఖర్, టీఎస్‌సీపీఎస్‌ఈయూ కోశాధికారి రాఘవేంద్ర, వెంకటయ్యగౌడ్ జిల్లా బాధ్యులు రాఘవేందర్‌రెడ్డి, బాలరాజు, రాధిక, అరుణమాధురి పాల్గొన్నారు.

## ఎస్సైకి ఘన సన్మానం

**భూత్పూర్, జులై 12 ప్రభాతవార్త:** బదిలీపై జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఎస్బీకి బదిలీపై వెళ్తున్న ఇక్కడి ఎస్సై భాస్కర్‌రెడ్డిని బుధవారం పలు పార్టీల నేతలు, మీడియా బృందం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అధికార పార్టీ బిఆర్ఎస్‌కు చెందిన నాయకులు సత్తూరు రాకేష్‌గౌడ్, సత్తూరు తిరుపతయ్యగౌడ్, సత్తూరు సురేష్‌గౌడ్, గడ్డం రాములు, బిజెపికి చెందిన నాయకులు సుదర్శన్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, హరినాథ్, రవిందర్‌లతో పాటు భూత్పూర్ మీడియా బృందం యాదగిరి, నరేష్, వెంకటేశ్వర్‌రావు, వెంకటయ్య, విజయ్‌కుమార్, జహంగీర్, మల్లేష్, రాములు తదితరులు ఎస్సై భాస్కర్‌రెడ్డిని సన్మానించారు.

## నిరుద్యోగులకు ఊరట

**భూత్పూర్, జులై 12 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గంలోని నిరుద్యోగితను తొలగించేందుకు తాను కృషి చేస్తున్నానని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని మదనాపురం, భూత్పూర్ మండలాల్లో దాదాపు 250 ఎకరాలలో ఇండస్ట్రీస్ ఏర్పాటుకు అనుకూలమని తేల్చినట్లు చెప్పారు. మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు బృందం సభ్యులు బుధవారం భూత్పూర్ మండలం కరివెన వద్ద స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్, ఎంపిపి కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ అశోక్‌రెడ్డి, తహసిల్దార్ చెన్నకిష్టన్న, నాయకులు సత్తూరు నారాయణగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.